TELTEL/2023/87917

జనంవెలుగు

అనునిత్యం అక్షరసత్యం

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 03 | సంచిక : 13 | ఆదివారం 30 - 03 - 2025 | ఎడిటర్ : సీతార్ల సురేష్ | పేజిలు : 8 | వెల : 6/-

మయన్మార్ థాయిలాండ్ భూకంపంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

జనంవెలుగు, న్యూఢిల్లీ:- మయన్మార్ థాయిలాండ్‌లలో భూకంపం వల్ల సంభవించిన భయంకరమైన విధ్వంసంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మయన్మార్, థాయిలాండ్‌లలో భూకంపం తర్వాత పరిస్థితి గురించి తాను ఆందోళన చెందుతున్నానని ఆయన అన్నారు. అందరి భద్రత, శ్రేయస్సు కోసం ప్రార్థిస్తున్నానన్నారు. భారతదేశం అన్ని విధాలుగా సహాయం అందించడానికి సిద్ధంగా ఉందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఈ విషయంలో, భారత్ అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మయన్మార్, థాయిలాండ్ ప్రభుత్వాలతో సంప్రదింపులు కొనసాగించడం గురించి విదేశాంగ మంత్రిత్వ శాఖతో చర్చ జరిగింది.

ఎస్టీపీ పనులను పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి

జనంవెలుగు, నల్గొండ:- నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని శేషమ్మ గూడెం వద్ద ఉన్న సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంటును పనులను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తనిఖీ చేసారు. నెలలోపు ఎస్టిపిని పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశం ఇచ్చారు. నల్గొండ పట్టణంలో సుమారు 80 శాతం ఇండ్లు 20 ఏళ్ల కింద సీవరేజ్ ట్రీట్మెంట్ అనుసంధానించబడ్డాయి. 2014లో 38 కోట్లతో ఎస్టిపి మంజూరైనప్పటికీ నేటికీ పూర్తి కాకపోవడం బాధాకరం. వెంకటేశ్వర కాలనీ, రాఘవేంద్ర కాలనీ అన్నింటికీ ఎస్టిపి కనెక్షన్లు ఉన్నాయి. రానున్న 25, 30 రోజుల్లో ఎస్టిపీని పూర్తి చేయమని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను, పబ్లిక్ హెల్త్ అధికారులను ఆదేశించామని అన్నారు. సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పూర్తితో పాటు, చుట్టూ గార్డెన్ ఏర్పాటు చేయాలి. తక్కిన 30% ఇండ్లకు కూడా ఎస్ టి పి కనెక్షన్లు ఇస్తాం. నర్సప్ప గూడ వద్ద అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో మరో ఎస్టిపి నిర్మాణం జరగనుంది. ఇందుకు ప్రజలు సహకరించాలి. ప్రజలు ఇబ్బందులు పడే పని ఎప్పటికీ చేయమని అన్నారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్ గౌడ్, ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబు అహ్మద్ ఉన్నారు

ఏప్రిల్ 3 న సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తరణ

మంత్రివర్గంలో విజయశాంతికి చోటు?

జనంవెలుగు, హైదరాబాద్:- తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు దీరి దాదాపు యేడాదిన్నర కావస్తోంది. 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డితో పాటు మరో 11 మంది మంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. మంత్రి వర్గ విస్తరణ ఇప్పటివరకూ జరగలేదు. తాజాగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఏఐసీసీ పచ్చజెండా ఊపింది. ఏప్రిల్ 3న కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం ఉండే అవకాశం ఉంది. ఇద్దరు బీసీలు, రెడ్డి, ఎస్సీకి మంత్రివర్గంలో చోటు దక్కనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర కోర్ కమిటీ నుంచి ఏఐసీసీ వివరాలు తీసుకుంది. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నుంచి అభిప్రాయాలు సేకరించింది. రేవంత్ వద్దే కీలక శాఖలు హోం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్, విద్య, జనరల్ అడ్మినిస్ట్రేషన్ వంటి కీలక శాఖలను రేవంత్ రెడ్డి తన దగ్గరే పెట్టుకున్నారు. అయితే మరో ఆరుగురిని మంత్రులుగా నియమించే అవకాశం ఉండగా ఇప్పటి వరకు కాంగ్రెస్ ఆ దిశగా అడుగులు వేయలేదు. ఇప్పుడు తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ జరగనుంది. ఉగాది తర్వాత ఒకటి రెండ్రోజుల్లోనే కొత్త మంత్రుల ప్రమాణస్వీకారం ఉం టుందని చెబుతున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్‌తో పాటు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం వాకిట శ్రీహరి ముదిరాజ్‌కు బెర్తులు కన్ఫామ్ అయ్యాయని అంటున్నారు. బీసీ కోటాలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్లు వినిపిస్తున్నాయి. ఎస్సీ కోటాలో చెన్నూరు

ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామికి మంత్రి పదవి దక్కే అవకాశం ఉంది. రెడ్డి కోటాలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రేసులో ఉండగా, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కూడా పోటీ పడుతున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్సీలు మీర్ అమీర్ అలీఖాన్, విజయశాంతి పేర్లు వినిపిస్తున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు కూడా అవకాశం దక్కుతుందని సమాచారం.

బిసి బిల్లు ఆమోదానికి కేంద్రంపై ఒత్తిడి తేవాలి

ఎంఎల్సి కల్వకుంట్ల కవిత

జనం వెలుగు, ఆర్మూర్:- బిసిల బిల్లు ఆమోదానికి కాంగ్రెసు, బిజెపి నాయకులు కేంద్రంపై ఒత్తిడి చేయాలని బిఆర్ఎస్ ఎంఎల్సి కల్వకుంట్ల కవిత అన్నారు. కామారెడ్డిలో తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంటు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిసి రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె ప్రసంగించారు. రాష్ట్రంలో బిసిల జనాభాను తగ్గించి ఓసిల జనాభాను కాంగ్రెసు ప్రభుత్వం పెంచిందని ఆమె ఆరోపిం చారు. గ్రామాల వారిగా, కులాల వారిగా బిసిల జనాభాను బయట పెట్టాలని ఆమె డిమాండ్ చేశారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో బిసిల కు 42 శాతం రిజర్వేషన్లను కల్పిం చకపోతే కాంగ్రెసు, బిజెపి నాయకు లను గ్రామాలలో తిరగనివ్వమని ఆమె హెచ్చరించారు. బిసిలకు రిజర్వేషన్లను అమలు చేస్తామని ఎక్కడి నుండైతే కాంగ్రెసు పార్టీ ప్రకటన చేసిందో అదే కామారెడ్డి నుండి బిసిల రిజర్వేషన్లను అమలు చేయాల ని డిమాండ్ చేస్తూ, అమలు చేయక పోతే గ్రామాలలో తిరుగనివ్వబోమని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్రం కంటే ఎక్కువగా డిల్లీలో గడుపుతున్న సిఎం రేవంత్ రెడ్డికి పిఎం మోడి అపాయింట్మెంట్

ఎందుకు దొరకడం లేదని ఆమె ప్రశ్నించారు. తమిళనాడు రాష్ట్రంలో అమలవుతున్న బిసిల రిజర్వేషన్ల తరహాలోనే తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడానికి ప్రధాని నరేంద్ర మోడి చొరవ తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.సుమారు 4500 కోట్ల రూపాయల వ్యయం చేసి 2011లో నిర్వహించిన కులగణను ఎందుకు బయట పెట్టడం లేదని కాంగ్రెస్ పార్టీ దగ్గర అందుకు సమాధానం లేదని 4500 కోట్ల రూపాయలను బూడిదలో పోసిన పన్నీరుగా మారాయని ఆమె విమర్శించారు. బిసిల కుల గణన చేయబోమని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడెవిట్

చేసి బిసిలను వంచించిదని తెలంగాణ చట్ట సభలలో ఆమోదించిన బిసి బిల్లును తక్షణమే పార్లమెంటులో పాస్ చేయాలని బిజెపి పార్టీని ఆమె డిమాండ్ చేశారు. గతంలో కేసిఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బిసిల జనాభాను 52 శాతం ఉన్నట్లు తేల్చగా కాంగ్రెసు పార్టీ చేసిన కుల సర్వేలో బిసిల జనాభాను తగ్గించి ఓసిల జనాభాను పెంచిందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మాజి ఎంఎల్ఏ జాజాల సురేందర్, టిఎస్పిఎస్పి సుమిత్ర నంద, మాజి జడ్పీటిసి బాజిరెడ్డి జగన్, మాజి డిసిఎంఎస్ చైర్మన్ మోహన్, తథితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిధులు పక్కదారి

- స్వంత భూముల్లో రోడ్డేసిన ఏఈ
- వివరణ అడిగితే పక్కదారి పట్టించిన ఏఈ
- పంచాయతీ కార్యదర్శిని నిలదీసిన ప్రజలు
- నాకేం తెలియదు ఏఈని అడగండి: కార్యదర్శి

జనంవెలుగు, నందిపేట్:- నందిపేట మండలం లక్కంపల్లి గ్రామంలో పేద ప్రజల కోసం మంజూరైన 165 మీటర్ల సీసీ రోడ్డులో కేవలం 70 మీటర్ల మాత్రమే నిర్మాణం పూర్తయింది. మిగిలిన భాగం, రేషన్ షాప్‌కు వెళ్లే రోడ్డును వేయాలని గ్రామ ప్రజలు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఏఈ గ్రామ పంచాయతీ కార్యదర్శితో కలిసి రేషన్ షాప్ వైపుగా రోడ్డు వేయాలని నిర్ణయించగా, కొలతలు తీసుకుని ప్రజలకు ఉపయోగపడేలా నిర్మించాలని సూచించారని, తర్వాత ఎమ్మెల్యే పీఏ అధికారులకు ఫోన్ చేసి గ్రామంలోని ఓ నాయకుని ఇంటి వద్ద రోడ్డు వేయాలని ఆదేశించారు. పేద ప్రజలకు అవసరమైన రోడ్డు పక్కనపెట్టి, ప్రైవేట్ ప్రదేశంలో సీసీ రోడ్డును వేయడమేంటని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పేద ప్రజల సంక్షేమం అంటూ వేదికలపై మాటలు చెప్పే నాయకులు, అమలులో మాత్రం ప్రజల ప్రయోజనాలను పక్కన పెట్టి వ్యక్తిగత ప్రయోజనాల కోసం అధికారులను ఉపయోగించుకోవడం ఎంత వరకు న్యాయం? ప్రజా ధనం, ప్రజా సంక్షేమం కోసం కేటాయించిన నిధులు గమ్యం తప్పకుండా ఖర్చు చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామ పంచాయతీ వివిధ నిధులతో చేపట్టే వివిధ రకాల అభివృద్ధి పనులను పర్యవేక్షించే బాధ్యత ప్రభుత్వం ఇంజనీరింగ్ అధికారులకు అప్పగించింది. ఇందులో భాగంగా గ్రామాల్లో అంతర్గత వీధుల్లో మెరుగైన రహదారి సౌకర్యం కోసం కోట్ల రూపాయలను సిమెంట్ రోడ్లు వేయడానికి ప్రభుత్వం కేటాయించింది. రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నప్పుడు, వాటిని పర్యవేక్షించడానికి ఏఈ (అసిస్టెంట్ ఇంజనీర్) లేదా సంబంధిత అధికారులు లేకపోవడం స్థానిక ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పనుల నాణ్యతపై అధికారులు లేకపోవడంతో కాంట్రాక్టర్ తన ఇష్టానుసారం పనులు చేస్తున్నాడని ఆరోపణలు వస్తున్నాయి. పర్యవేక్షణ లేకుండా పనులు జరగడం అవినీతి కోణాన్ని చూపుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఎమ్మెల్యేనే బోల్తా కొట్టించిన వైనం

ఎమ్మెల్యే నే బోల్తా కొట్టించి పిఏ, కార్తకర్తలతో కలిసి రోడ్డు వేయించడంపై పలు అనుమానాలు లేకపోలేదు. ఓ పక్క ఎమ్మెల్యే అసెంబ్లీలో నిరు పేదల కోసం, హక్కుల కోసం కొట్లాడుతుంటే కొందరు అధికారులు అధికార దుర్వినియోగం, నిధుల దుర్వినియోగం చేయడం ఏంటాని ప్రశ్నిస్తున్నారు. ఇదంతా ఎమ్మెల్యే కు తెలిసే జరుగుతుందా లేదా అని సందేహాలు లేకపోలేదు. ఏది ఏమైనాప్పటికి వీరిపై చర్యలు తీసుకొ ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

6,729 ఉద్యోగాలు తొలగిస్తూ ఉత్తర్వులు

జనంవెలుగు, హైదరాబాద్:- తెలంగాణలోని రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది పదవీ విరమణ పొందాకకూడా కాంట్రాక్టు పద్ధతిలో కీలక పదవుల్లో కొనసాగుతున్న వారిని తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. మొత్తం 6,729 మందిని వెంటనే ఉద్యోగాల నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం తొలగించిన జాబితాలో మెట్రోరైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, యాదగిరి గుట్ట ఆలయ అభివృద్ధి ప్రాధికార సంస్థ వైటీడీఏ, వైస్ చైర్మన్ జి.కిషన్ రావుతోపాటు కన్సల్టెంట్ ఇంజినీరు బీఎల్ఎన్ రెడ్డికూడా ఉన్నారు. పది మంది ట్రాన్స్ కో, జెన్ కో డైరెక్టర్లు కూడా ఉన్నారు. ఖాళీ అవుతున్న స్థానాల్లో కొత్త వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం భావిస్తుంది. ఉద్యోగాలు భర్తీ చేయడం, పదోన్నతులు కల్పించడంపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఈ మేరకు ఆయా శాఖల ఉన్నతాధికారులకు ఆదేశా లుసైతం జారీ చేసినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఉత్తర్వులతో మునిసిపల్ శాఖ వెంటనే చర్యలను ప్రారంభించింది. తమ శాఖలో కాంట్రాక్టు పద్ధతిపై కొనసాగుతున్న 177 మంది రిటైర్డ్ ఉద్యోగులను తొలగిస్తూ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్ గురువారం ఉత్తర్వు లు జారీ చేశారు. వీరిని తక్షణమే తొలగిస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం 6,729 మందిని తొలగించిన నేపథ్యంలో గ్రూప్-1 నుంచి గ్రూప్-4 స్థాయిలో కొత్త నోటిఫికేషన్ల ద్వారా భర్తీకి అవకాశాలు న్నాయని సచివాలయ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం వల్ల పెద్దెత్తున ఉద్యోగులకు పదోన్నతులు లభిస్తాయనే అభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి.

బీసీ రిజర్వేషన్లు.... యూ టర్న్ తీసుకున్న బిజేపీ

జనంవెలుగు, హైదరాబాద్, మార్చి 29:- బీసీలకు 42శాతం రిజర్వేషన్ల బిల్లుపై తెలంగాణ బీజేపీ రివర్స్ గేర్ వేసింది. అయితే ఈ బిల్లు ఇప్పటికే శాసన సభలోను, శాసన మండలిలో ఆమోదం పొందింది. ఇప్పటి దాకా విద్య ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో బీసీలకు అమల్లో ఉన్న 29 శాతం రిజర్వేషన్లను 42 శాతానికి రిజర్వేషన్ల పెంచుతూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా కుల గణన నిర్వహించింది. ఈ గణనలో 56.36 శాతం బీసీలు రాష్ట్రంలో ఉన్నట్లు తేలింది. ఈ మేరకు బీసీలకు 42శాంత రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టినపుడు బీజేపీ ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదించదని కొన్ని పార్టీలు ప్రచారం చేస్తున్నాయని.. అది తప్పుడు ప్రచారమని అసెంబ్లీలో బీసీ రిజర్వషన్ల బిల్లుపై చర్చ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్దతు తెలిపిన తెలంగాణ బీజేపీ నేతలు ఇప్పుడు మాట మారుస్తున్నారు. రాష్ట్ర బీజేపీ వైఖరి మార్చుకోవడం వెనక అమిత్ షా ఎఫెక్ట్ ఉందని ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులతో ఢిల్లీ వెళ్లిన రాష్ట్ర బీజేపీ నేతలు కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిశారు. ఆ సమావేశంలో బీజేపీ కేంద్ర పార్టీ విధానానికి వ్యతిరేకంగా బీసీ బిల్లుకు ఎలా మద్దతు ప్రకటించారని అమిత్ షా ప్రశ్నించారని సమాచారం. తెలంగాణ బీజేపీ నేతలపై షా ఎఫెక్ట్ పడటంతో ముస్లింలను బీసీల్లో కలిపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లు రూపొందించడం తప్పని తెలంగాణ బీజేపీ నేతలు అభ్యంతరం తెలుపుతున్నారు.మొత్తానికి బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో సంపూర్ణ మద్దతు తెలిపిన తెలంగాణ బీజేపీ అమిత్ షా ఎఫెక్ట్‌తో ఇప్పుడు ఇరకాటంలో పడినట్లు కనిపిస్తోంది.

సబ్ కలెక్టర్ తిట్టాడని ఆత్మహత్యాయత్నం

జనంవెలుగు, నల్గొండ:- కుటుంబ పంచాయతీలో విచారణ కోసం వచ్చిన తనను సబ్ కలెక్టర్ దూషించాడు అంటూ నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామపంచాయతీ పరిధిలోని చింతలగూడెంకు చెందిన పొంతటి పున్నమ్మ క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది.బంధువులు ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు.బాధితురాలు కథనం మేరకు తమ పోషణ చూడటం లేదంటూ అత్తరాములమ్మ ఇటీవల మాడుగులపల్లి తహసీల్దార్ కార్యాలయంలో కుమారుడు పొంతటి దామోదర్ రెడ్డి, కోడలు పున్నమ్మలపై ఫిర్యాదు చేయడంతో వారికి నోటీసులు అందజేసినట్లు తెలిపారు. కాగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో విచారణకు హాజరైన సందర్భంలో సబ్ కలెక్టర్ అసభ్య పదజాలంతో దూషించాడని దామోదర్ రెడ్డి,పున్నమ్మ దంపతులు ఆరోపిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి విచారణ జరపకుండా, తమ వివరణ కోరకుండా,అసభ్య పదజాలంతో దూషిస్తూ,మహిళా కానిస్టేబుల్ తో బయటికి గెంటించి వేశారని ఆరోపిస్తున్నారు.